ప్రజా సమస్యలపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుతో తమ సమస్యలను తెలుపుకుంటున్న ప్రజలు

దుండిగల్,అక్టోబర్13: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అధికారులు సకాలంలో పరిష్కరించేలా సత్వర చర్యలు తీసుకోవాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు ఆదేశించారు. శుక్రవారం నియోజకవర్గానికి చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలను అందించారు. స్పందించిన ఆయన సంబంధిత శాఖ అధికారులతో చర్చించి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను
భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

దుండిగల్,అక్టోబర్13: రాబోయే ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇటీవల నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ స్వతంత్ర కార్పొరేటర్ పైడి మాధవి బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన సందర్భంగా ఆ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయప్రసాద్ మర్యాదపూర్వకంగా శాలువతో సత్కరించి అభినందించారు. పార్టీ అభివృద్ధితో పాటు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గెలుపు కోరుతూ సహాయశక్తుల్లా కలిసిగట్టుగా పని చేయాలని కోరారు.

బతుకమ్మ వేడుకలకు మేయర్‌కు ఆహ్వానాలు

మేయర్ కొలన్‌నీలాగోపాల్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు

దుండిగల్,అక్టోబర్13: బతుకమ్మ సంబరాలకు హాజరుకావాలని కోరుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు శుక్రవారం మేయర్‌కు ఆహ్వాన పత్రాలను అందించారు. ప్రజలు బతుకమ్మ వేడుకలను జరుపుకునేందుకు అన్నీ రకాల మౌలిక సదుపాయాలను కల్పించామని, ఏలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ సాయికృష్ణాజా కాలనీ అసోసియేషన్ సభ్యులు, సాయికృష్ణా కాలనీ సభ్యులు ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

జగద్గిరిగుట్ట, అక్టోబర్13: వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాలమేరకు .. సూర్యాపేటకు కు చెందిన చంద్రశేఖర్(32) జగద్గిరిగుట్ట షిర్డీ హిల్స్‌లో నివాసముంటాడు. రియల్ ఎస్టేట్ కంపెనీలో ఉద్యోగం చేసేవాడు. ఇతనికి భార్య రేణుక, కుమార్తె, కూతురు ఉన్నారు. మద్యం తాగుడుకు అలవాటు పడిన చంద్రశేఖర్ కొంతకాలంగా పనిలేక ఖాళీగా ఉంటున్నాడు. ఈ విషయమై తరచూ దంపతుల మధ్య గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం అతని భార్య, పిల్లలు స్వగ్రామం వెళ్లారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న చంద్రశేఖర్ ఉరివేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.

వృద్ధుడు అదృశ్యం

జగద్గిరిగుట్ట, అక్టోబర్13: ఇంటినుంచి వెళ్లిన వృద్ధుడు కనిపించకుండా పోయిన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దీనబంధు కాలనీలో డ్రైవర్‌గా పనిచేసే రమేశ్ కుటుంబంతో నివాసముంటాడు. కాగజ్‌నగర్‌లో ఉండే అతని తండ్రి నారాయణ (75) వారం క్రితం రమేశ్ వద్దకు వచ్చాడు. ఇంటినుంచి శుక్రవారం మధ్యాహ్నం బయటకు వెళ్లిన వృద్ధుడు తిరిగిరాలేదు. చుట్టు పక్కల గాలించినా ఆచూకీ దొరక్కపోవడంతో అతని కుమారుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేశారు.

ఎమ్మెల్యే కు రుడామిస్త్రీనగర్ వాసుల ఏకగ్రీవ మద్దతు

జీడిమెట్ల, అక్టోబర్13: ఎమ్మెల్యే వివేకానంద్‌ను మూడోసారి గెలిపించుకుంటామని రుడామిస్త్రీనగర్-ఎ వాసులు అన్నారు. చింతల్ పరిధి ఈద్గా డెవలెప్‌మెంట్, జామా మసీద్ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశమయ్యారు. ఆయనకు మద్దతు పలుకుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిపనులకు వివేకానంద్ సహకారం మరువలేనిదన్నారు. సమవేశానికి అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు తీర్మాన పత్రాన్నిఅందజేశారు. భవిష్యత్‌లో నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలిపేందుకు అందరూ తన ఎన్నికకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. మఖ్సూద్‌అలీ, రషీద్, బషీర్, అప్సర్‌అలీ, యూనస్‌ఖాన్, మీర్జాఅలీబేగ్, ఉస్మాన్, రసూల్, అర్మాన్‌ఖాన్, హబీబుద్దీన్ పాల్గొన్నారు.

ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేస్తున్న మసీద్ ప్రతినిధులు

'గడపగడపకు బీఆర్ఎస్ సంక్షేమ పథకం'

- ప్రజలకు వివరిస్తూ..అభ్యర్థుల గెలుపునకు ముందుకు
- పార్టీ దిశా-దశలపై బూత్‌స్థాయిలో విస్తృతస్థాయి సమావేశాలు

కొంపల్లిలో మాజీ ఎంపీపీ సన్న కవిత ఆధ్వర్యంలో బూత్‌స్థాయి సమావేశంలో హాజరైన కార్యకర్తలు

కుత్బుల్లాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతుగా పద్మానగర్‌ఫేస్-2 సంక్షేమ సంఘం ఏకగ్రీవ తీర్మానాన్ని అందుకుంటున్న మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీశ్

కుత్బుల్లాపూర్,అక్టోబర్13: గులాబీ సైన్యం తమ ప్రచారాన్ని మరింత స్పీడ్‌ను పెంచింది. జరగబోయే ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచే ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేలా బూత్‌స్థాయి కమిటీల నుంచి కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ క్రీయాశీలక నేతలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా డివిజన్ల అధ్యక్షులు, కమిటీ నిర్వాహకులతో పాటు బూత్‌స్థాయిలో కార్యకర్తలతో క్షేత్రస్థాయిలో సమీక్షలను ఏర్పాటు చేసుకొని గెలుపు దిశగా తీసుకోవాల్సిన పలు అంశాలను చర్చించారు. 129 సూరారం డివిజన్, 125 గాజులరామారం డివిజన్, 128 చింతల్ డివిజన్‌తో పాటు కొంపల్లి మున్సిపాలిటీల పరిధిలో పార్టీ బూత్‌స్థాయి సమావేశాలను నిర్వహించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేస్-2 అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గెలుపునకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసి మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీశ్‌కు అందించారు.

పెండింగ్ సమస్యలు సకాలంలో పరిష్కరించాలి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాలనీల్లో ఇప్పటికే వందశాతం మౌలిక సదుపాయాలను కల్పించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని తన నివాసంలో నియోజకవర్గానికి చెందిన పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక సమస్యలపై వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్‌లైన్లో మాట్లాడి సమస్యల పరిష్కరించేలా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎంఎల్ ఆర్ఐటీ ఫార్మసీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

దుండిగల్,అక్టోబర్13: మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఫార్మసీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించి ప్రకృతి ప్రసాదించిన పువ్వులతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటా-పాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, డైరెక్టర్స్ అనుశ్రేయరెడ్డి, డా.కె.వెంకటేశ్వరరెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.అర్జబ్‌మాలిక్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బతుకమ్మలతో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

సాంస్కృతిక వారసత్వం బతుకమ్మ

జగద్గిరిగుట్ట సంస్కృతి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

జగద్గిరిగుట్ట, సెప్టంబర్13: తెలంగాణా సాంప్రదాయ ఘనవారసత్వం బతుకమ్మ అని ఉపాధ్యాయులు అన్నారు. జగద్గిరిగుట్ట సంస్కృతి పాఠశాలలో శుక్రవారం పండుగ జరిపారు. సిబ్బంది, ఉపాధ్యాయులు ఆడిపాడారు. అనంతరం కుంటలో బతుకమ్మలను నిమజ్జనంచేశారు. ప్రిన్సిపాల్ గడ్డమీదిబాలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- అంజయ్యనగర్ మల్లిఖార్జున ఆలయంలో ప్రత్యంగిరా హోమం , ఆలయంలో ప్రత్యేకపూజలు జరిపారు. మానసపరివార్ ప్రతినిధులు, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి చిత్తారమ్మ
దేవాలయంలో పూజలు

దుండిగల్,అక్టోబర్13: గాజులరామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో దేవీనవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేటి నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అంతయ్య గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT : MEDCHAL
O.S No. 103 OF 2023

BETWEEN:-
1. SAPNA JHA, W/o late Sarvottam Kumar Jha and Others ...PLAINTIFFS
AND
1.M.R.O. MEDCHAL
2.All Concerned ...DEFENDANTS

To,
The Defendant No-2 ALL Concerned

Please take notice that the Plaintiffs herein has filed the above Suit for declaration declaring that the Plaintiffs are the sole legal heirs of the deceased Late Sarvottam Kumar Jha who was expired on 02-01-2022, in respect of the estate i.e., suit schedule properties. The above suit is posted on **19.10.2023** for your appearance.

SCHEDULE 'A' PROPERTY: All that the Semi-finished Flat No. 201, Block –E, Second Floor with Built-up area of 1440 Sft including common area together with undivided share of Land equivalent to 38.91 Sq. yards out of the total land of Ac. 6-00 at "SHANTA SRIRAM SATELLITE TOWN SHIP" situated in the premises bearing Survey No. Nos. 78, 79/1, 80, 80/1, 80/2, 81, 82, 83, 84, 85/1B/85/D, Block-IV situated at Pet Basheerabad Village, Qutbullapur Mandal, R.R. District (PTIN NO. 1150400411) and bounded as follows :- **NORTH**: Open to Sky, **SOUTH**: Open to Sky, **EAST**: Corridor, **WEST**: Open to Sky.

SCHEDULE 'B' PROPERTY: All that the Flat No. F-1, F-Block, Ground Floor of " ANAMIKA HOMES" with a Plinth area of 1008 Sft., including common area together with proportionate undivided share of land admeasuring 40.0 Sq yards or 33.44 Sq. Mtrs., out of 1000.0 Sq yards or 836.0 Sq. mtrs., with car parking area 100.0 Sq. Ft ., on plot nos. 3 and 4, in Survey No. 151, Covered under Block No. 09, located known as "PRAKRUTHI ESTATES", Situated at Village and Grampanchyat MEDCHAL, Medchal-Malkagiri , Ranga Reddy District, and bounded as follows : **NORTH** : Open to Sky, **SOUTH** : Open to Sky, **EAST** : Open to Sky, **WEST** : 6 " PASSAGE.

SCHEDULE 'C' PROPERTY: ALL THAT piece and parcel of Open Plot no. 188, bearing admeasuring 200 Sq yards or equivalent to 167.20 Sq meters, in Sy. No. 110 Situated at "BHARGAVI REAL ESTATES GANESH GOLDEN COUNTY" Ankireddygudem, H/0. Lingojiguden Gram Panchayat, Nalgonda Dist. Registration Sub-District: Choutuppal. **NORTH** : Plot no. 187, **SOUTH** :Plot No. 189, **EAST** : 40' Wide Road, **WEST** : Plot NO. 184.

The above said case is posted to **19.10.2023** at 10.30 am. In the above Court, If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents, either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(By order of the Hon'ble Court)
Sd/- **GANJI SAI KUMAR**, Advocate,
Off. #12-1-1640/1, Shanthinagar,
North Lalaguda,Secunderabad-500017
Telangana State. Cell No: 9666288080;
Email: ganjiassociates@gmail.com